ఘనంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు శనివారం సువర్ణ పుష్పార్చన, మూర్తి కుంభావాహన చతుస్థానార్చన, గరుఢాదివాసం, అగ్ని ప్రతిష్ఠ, పరివార హోమం, గరుఢ హోమం, శ్రీవారి కల్యాణ మహోత్సవం, అన్నప్రసాద వితరణ, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్లు జగదీశ్‌కుమార్, పాపారావు, సత్తయ్య, కోశాధికారి శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్‌గౌడ్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో ఇళ్లు కూల్చడం తగదు


పవన్‌కుమార్‌ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

నాగోలు: మూసీ పరీవాహక ప్రాంతంలో అభివృద్ధి పేరిట పేదల ఇళ్లను కూల్చడం తగదని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ అన్నారు. శనివారం చైతన్యపురి పోలీసులు కార్పొరేటర్‌ను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి అధికార మంత్రులను ప్రజా ప్రతినిధులు మూసీ పర్యటనలో భాగంగా ప్రజల తరుపున ఎక్కడ అడ్డుకుంటారో అనే భయంతో తనని ముందస్తు అరెస్ట్ చేశారని అన్నారు.

చెత్తను ఎప్పటికప్పుడు తరలించాలి


డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న జెడ్సీ హేమంత కేశవ్ పాటిల్

ఎల్‌బీనగర్: పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహించవద్దని, ఎప్పటికప్పుడు కాలనీల్లోని చెత్తను తొలగించాలని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. హయత్‌నగర్ సర్కిల్ పరిధిలోని నాగోలు, ఆటోనగర్ డంపింగ్ యార్డులను శనివారం ఆయన సర్కిల్ డీసీ తిప్పర్తి యాదయ్యతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జెడ్సీ మాట్లాడుతూ.. చెత్త తొలగించడంలో నిర్లక్ష్యం వహించిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. డంపింగ్ యార్డుల వద్ద జంతువుల కళేబరాలను వేయకుండా చర్యలు చేపట్టాలన్నారు.

చెట్లు నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి


చెట్లను నరికివేసిన దృశ్యం

హస్తినాపురం: ఓ వైపు ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు చెట్లను పెంచుతుంటే పంచాయతీ రాజ్ టీచర్స్ కాలనీలో కొంత మంది ఏపుగా పెరిగిన చెట్లను నరికివేస్తున్నా పట్టించుకోవడం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని సెంటర్‌ఫర్ సోషియోకల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమిటీ సెక్రటరీ సన్నీహెరాక్లియస్ డిమాండ్ చేశారు. శనివారం కొంత మంది విద్యుత్‌శాఖ అధికారులమని ఏపుగా పెరిగిన చెట్టును నరికి అక్కడ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. అటవీ శాఖ అధికారులతో అనుమతులు తీసుకుని తొలగిస్తున్నామని చెప్పడంతో తాను వారిని గుర్తింపు కార్డు చూపించాలని అడగడంతో వారు చూపించలేదన్నారు. దీంతో వెంటనే అటవి శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఇబ్రహీంపట్నం అటవీశాఖ అధికారులు వచ్చి గొడ్డలి, కట్టర్‌ను సీజ్ చేసినట్లు హెరాక్లియస్ వెల్లడించారు.

రైతుబజార్ కూడలి వద్ద వ్యాపారాలు వద్దు


సమావేశంలో పాల్గొన్న సంక్షేమ సంఘం నాయకులు

వనస్థలిపురం: వనస్థలిపురం రైతుబజార్ వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగిస్తున్న పూలు, పండ్ల వ్యాపారుల దుకాణాలను తొలగించడంతో ట్రాఫిక్ సమస్య దాదాపుగా తగ్గిందని కానీ మళ్లీ అక్కడే దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు కొందరు ప్రయత్నిస్తుండడం తగదని వనస్థలిపురం తూర్పు కాలనీల సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. శనివారం వనస్థలిపురం హుడా సాయినగర్ కాలనీ కమ్యూనిటీహాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ.. రైతుబజార్ వద్ద ట్రాఫిక్ సమస్యలతో ప్రమాదాలు చోటు చేసుకుని ఇప్పటికే పలువురు ప్రాణాలు కోల్పోయారని అన్నారు. చిరు వ్యాపారులకు మేం వ్యతిరేకం కాదని, వారికి వేరేచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చూడాలని కోరారు. రైతుబజారు వద్ద ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగించే వారిని రాజకీయ నాయకులు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రోత్సహించడం తగదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు శ్రవణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గుత్తా లక్ష్మణ్‌రెడ్డి, కోశాధికారి బి.శ్రీనివాస్, రమణారెడ్డి, తిరుమల్‌రెడ్డి, దివాకర్, కేఎల్ఎస్.రావు పాల్గొన్నారు.

నవదుర్గా నమోస్తుతే..


నవరాత్రి మహోత్సవాలు ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజకవర్గాల్లో భక్తిప్రపత్తులతో కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లోని మండపాల్లో కొలువైన అమ్మవార్లు భక్తులకు రోజుకో రూపంలో దర్శనం ఇస్తున్నారు. నిత్యం అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, కాలనీల సంక్షేమ సభ్యులు, అధికారులు, అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. సాయంత్రం ఆయా మండపాల వద్ద ఏర్పాటు చేస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఆకట్టుకుంటున్నాయి.
–ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


గాయత్రిదేవిగా దర్శనమిచ్చిన సైదాబాద్ విజయదుర్గామాత


కొత్తపేట్ ప్రసన్న మహాకాళి దేవాలయంలో అన్నపూర్ణేశ్వరి దేవిగా..


శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో ఆదిపరాశక్తి శ్రీ ప్రత్యంగిరా దేవి


అన్నపూర్ణదేవి అలంకరణలో మన్సూరాబాద్ పోచమ్మదేవి


మహాలక్ష్మి దేవి అలంకరణలో త్రిశక్తి దేవస్థానంలోని అమ్మవారు


మాతామైదాన్‌లో పల్లకీసేవ నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులు


నవయూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత


విజయశ్రీకాలనీలోని దుర్గామాతకు పూజలు నిర్వహిస్తున్న కాలనీవాసులు


అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న సరస్వతిదేవికి పూజలు చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి


ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఆలయ ట్రస్ట్ చైర్మన్ వజీర్ ప్రకాష్‌గౌడ్


అన్నపూర్ణదేవి అలంకరణలో నాగోలు శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గామాత

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు


రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న జైపాల్‌రెడ్డి

లింగోజిగూడ: కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని గడిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ఎన్నికైన పన్యాల జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ప్రమాణస్వీకారం సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎల్‌బీనగర్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.అనంతరం బైక్ ర్యాలీగా ప్రమాణ స్వీకారానికి వెళ్లారు.

సొంతూళ్లకు వెళ్తే సమాచారం ఇవ్వాలి


అవగాహన పత్రాలను విడుదల చేస్తున్న ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి

చైతన్యపురి: దసరా సందర్భంగా సొంతూళ్లకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సరూర్‌నగర్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి సూచించారు. దొంగతనాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ.. ఊరికి వెళ్లే వారు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్తే ఆయా ప్రాంతాల్లో తమ సిబ్బంది పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. బంగారు ఆభరణాలను తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం అవగాహన పత్రాలను విడుదల చేశారు. కాలనీల్లో అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

దశలవారీగా అభివృద్ధి పనులు


కమ్యూనిటీహాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్: శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి స్పష్టంచేశారు. హయత్‌నగర్ పరిధి శ్రీరాజరాజేశ్వరీకాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీహాల్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, కాలనీవాసులు మరళీధర్‌రెడ్డి, యాదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

తప్పుల తడకగా ఫ్యామిలీ డిజిటల్ సర్వే

చాదర్‌ఘాట్: మలక్‌పేట సర్కిల్-6లో పైలట్ ప్రాజెక్ట్ కింద ఫ్యామిలీ డిజిటల్ కార్డుల సర్వే జాబితా తప్పుల తడకగా మారి ఇబ్బందులు పడుతున్నామని పలువురు అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం నుంచి మొదలైన సర్వే ఇంటి నెంబర్లు లేకపోవడం, ఫోన్ నెంబర్ తప్పుగా ఉండట, ఆధార్‌కార్డు నెంబర్ ద్వారా ఇంటి అడ్రస్ ఉండకపోవటంతో చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. శనివారం వరకు 370 ఇళ్లను సర్వే చేశామన్నారు. మొత్తం సర్వే జాబితాలోని ఇళ్లు 1246 కాగా అందులో 370 మాత్రమే చేశామన్నారు. అయితే..సర్వే కాలనీకి ఆనుకొని ఉన్న కాలనీవాసులు తమ కాలనీలో ఎందుకు సర్వే చేయడం లేదని వాగ్వాదానికి దిగుతున్నారని అధికారులు వాపోతున్నారు.

హోమియోపతికి ప్రజాదరణ


క్లినిక్ ప్రారంభోత్సవంలో కార్పొరేటర్

సైదాబాద్: ఎలాంటి దుష్ప్రభావాలు లేని వైద్య విధానం కాబట్టే హోమియోపతికి ప్రజాదరణ ఉంటుందని డాక్టర్ సాయిశ్రీ అన్నారు. ప్రముఖ సినీ నటుడు కాదంబరి కిరణ్ కుమార్తె డాక్టర్ సాయిశ్రీ సైదాబాద్ డివిజన్ అస్మాన్‌ఘడ్‌లోని వీకే ధాగేనగర్ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన హోమియోపతి క్లినిక్‌ను మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోగులకు మెరుగైన వైద్య సహాయం అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సినీ నటుడు కాదంబరి కిరణ్, ఏపీఏయూ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్‌భాస్కర్‌రెడ్డి, రమేష్, పటాలే నవీన్ పాల్గొన్నారు.

చదువులమ్మ ఒడిలో బతుకమ్మ సంబరం

ఎల్‌బీనగర్, మలక్‌పేట నియోజవర్గాల్లో అంబరాన్నంటేలా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నారు. శనివారం వివిధ కళాశాలల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు రంగురంగుల పువ్వులతో అందంగా బతుకమ్మలను పేర్చి ఆడిపాడి సందడి చేశారు. – ఎల్‌బీనగర్, మలక్‌పేట జోన్ల బృందం


చింతల్‌కుంట శ్రీగాయత్రి కాలేజీలో బతుకమ్మలతో విద్యార్థినులు


హస్తినాపురం: అనయ కళాశాలలో బతుకమ్మలతో వస్తున్న విద్యార్థినులు


దిల్‌సుఖ్‌నగర్: శ్రీసాయి డిగ్రీ, పీజీ కాలేజీలో


సిద్ధార్థ మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు


ఐడియల్ ఉమెన్స్ కాలేజీలో..


అనిబిసెంట్ మహిళా కాలేజీలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


న్యూ నోబుల్ డిగ్రీ కళాశాలలో..


దిల్‌సుఖ్‌నగర్: అవంతి డిగ్రీ, పీజీ కాలేజీలో బతుకమ్మ సంబరం

భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలి


అవగాహన కల్పిస్తున్న అధికారులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు

వనస్థలిపురం: జల సంరక్షణ కోసం ఇంకుడు గుంతల నిర్మాణం తప్పనిసరి అని జలమండలి ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి డా.జాలసత్యనారాయణ అన్నారు. జల సంరక్షణ అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం వనస్థలిపురం రైతుబజార్ సమీపంలోని జలమండలి కార్యాలయం వద్ద ప్రచార రథాన్ని ఆయన జలమండలి డీజీఎం రాజగోపాల్, మేనేజర్లు శ్రీవాహిని, శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనాభా అవసరాల దృష్ట్యా నానాటికి జల వినియోగం పెరుగుతోందని, భూగర్భ జలాలను పెంచుకోకపోతే భవిష్యత్ తరాల బతుకులు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. వర్షపు నీటిని వృథా కాకుండా భూగర్భ జలాల పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.యానాల ప్రభాకర్‌రెడ్డి, టి.సురేందర్, డా.గిరిధర్, కే.సుభాష్‌చంద్ర, సతీష్, శ్రీకాంత్, ఫిరోజ్‌ఖాన్, సాకేత్, వేణుగోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, ఉపేందర్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్


బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

చైతన్యపురి: కందుకూరు క్రాస్‌రోడ్‌లో తలపెట్టిన రైతు భరోసా ధర్నాలో పాల్గొనేందుకు వెళ్తున్న చైతన్యపురి మాజీ కార్పొరేటర్ జిన్నారం విఠల్‌రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్ యాదవ్‌తో పాటు పలువురు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి చైతన్యపురి స్టేషన్‌కు తరలించారు. కేటీఆర్ పిలుపు మేరకు రైతు భరోసా కార్యక్రమానికి హాజరు కాకుండా తమను అడ్డుకోవటం అన్యాయం అన్నారు. ప్రశాంతంగా తరలివెళ్తున్న తమను అరెస్ట్ చేయడం తగదన్నారు. అరెస్టయిన వారిలో చంద్రశేఖర్‌రెడ్డి, త్రివేది, పవన్, వీరన్నయాదవ్, ప్రవీణ్‌చారి, సాయి ఉన్నారు.